

కాంగ్రెస్ పాలనతో వృద్ధుల వేదన అరణ్య రోదనగానే మిగిలిపోయింది! ఊరికి ఇన్నని లెక్కపెట్టి రూ.200 పింఛన్ విదిల్చారు. ఎవరైనా పెద్దమనిషి కాలంచేస్తే గానీ.. ఆ స్థానంలో మరో లబ్ధిదారుణ్ని చేర్చే పరిస్థితి ఉండేది కాదు! వృద్ధులకు ఇచ్చే పింఛన్ వాళ్ల ఆత్మగౌరవాన్ని పెంచాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పింఛన్ మొత్తాన్ని రూ.2,016కు పెంచింది. 57 ఏండ్లు పైబడిన వృద్ధులకు ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా 16,36,604 మంది వృద్ధులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. రాబోయే రోజుల్లో దశల వారీగా ఆసరా పింఛన్‌ను రూ.5,016కు పెంచుతామని బీఆర్ఎస్ ప్రకటించింది.

## ముందుకు పోదామా! ఎన్కకా!!

## ▪ కొడుకులాంటి ఆలనా.. తండ్రిలాంటి పాలన

**భాషమ్మ,** పెంటమ్మ, లింగమ్మ, సాయమ్మ, సుశీల బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇరుగుపొరుగోళ్లు. వయసు పైబడి వీళ్లందరూ ఇంటికాడనే ఉంటున్నరు. పనీ చేయలేరు. వృద్ధాప్యానికి తోడు.. పేదరికం, జబ్బులు వాళ్లకు అదనపు భారాలు. ఆ బాధలు బాపే కొడుకులూ అదే పేదరికంలో ఉన్నరు. 'మరి ఎట్ల బత్కుతున్నరు?' అనడిగితె.. 'ఆ.. ఏమున్నది కొడుక, ఉన్న ఒక్క కొడుకు పట్నం పోయిండు. అపార్ట్‌మెంట్‌ల వాచ్‌మెన్ పని చేస్కుంట ఇద్దరు బిడ్డల్ని సది విచ్చుకుంటున్నడు. నేనొక్కదాన్నే ఊళ్ల ఇంటికాడ పడున్న. ఒకపాలి ఇల్లు కూలి మీదవడ్డది. ఇంకోపాలి ఎద్దు ఎత్తేసింది. మూడోపాలి యాక్సిడెంట్ అయింది. ఏ పనీ చేయనీకి రాదు. కైకిలి పోనీకి రాదు. కొడుకు అప్పుడప్పుడూ వచ్చి సూసి పోతడు. ఇల్లు సూసుకుంట ఊళ్లనే బతుకుతాన్న. ఫస్ట్ తారీఖు వస్తె కేసీఆర్ ఫించనొస్తది. ఆ పైసల్తోని ఉప్పూపప్పూ, కూరగాయలు తెచ్చుకోని ఇంత తింటాన్న. ఎప్పుడన్నా సర్ది జేస్తె మందుగోలీలు తెచ్చుకుంటాన్న' అన్నది భాషమ్మ. ఆమె మాటలు పూర్తికాగానే.. 'ఇగో కొడుక, కేసీఆర్ ఇచ్చే రెండేల రూపాయల్తోనే బతుకుతాన్నం. ఫించన్ పైసల్తోని ఇంత బువ్వ తింటున్నం. కొడుకులెక్క ఆసరా అయితాండు. తండ్రి లెక్కే చూసుకుంటున్నడు. మాకు కొడుకైనా, తండ్రైనా కేసీఆరే!' అంటూ రెండు చేతులెత్తి దండం పెట్టింది పెంటమ్మ.

• భాషమ్మ, పెంటమ్మ, బ్రాహ్మణపల్లి, నర్సాపూర్ మండలం, మెదక్ జిల్లా


భాషమ్మ పెంటమ్మ

9

1

హైదరాబాద్ | మంగళవారం 21 నవంబర్ 2023 నమస్తే తెలంగాణ

# తెలంగాణ జైత్రయాత్ర 2023

www.ntnews.com



### అర్థవంతంగా జీవనభృతి

కాంగ్రెస్ కాలంలో పింఛన్ ఎంతుండే? వాళ్ల హయాంలో రూ.40, రూ.70, రూ.200 పింఛన్ చూసినం. వృద్ధులకు ఇచ్చే జీవన భృతి అర్థవంతంగా ఉండాలి. మనం ఇచ్చే పెన్షన్ కనీసం రెండు పూటలు వాళ్లు తినడానికి అక్కరకు రావాలి. తెలంగాణ వచ్చిన మొదట్ల రూ.1,016 ఇచ్చుకున్నం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బలపడ్డాక రెండువేలకు పెంచుకున్నం. 'బిడ్డా రూ.2,016 పింఛన్ వస్తుంది. మంచిగ బతుకుతున్నం. ఎవరికి మోతాదు లేకుండ ఉన్నం' అని చాలామంది ఇప్పుడు చెబుతున్నారు. ఒక ప్రజాప్రతినిధిగా ఇంతకన్నా నాకు సంతృప్తి ఏముంటది?!

▪ కేసీఆర్

# ఏం చేస్తమో.. చెప్పే తెలివి లేదు!

ఫ టా ఫ ట్ Interview

**మొన్నటి వరకు బీజేపీలో ఉన్న గడ్డం నాగరాజు బీఆర్ఎస్‌లో చేరడానికి కారణం?**

**బీజేపీలో** బీసీ, దళిత నాయకులను ఎదగనివ్వరు. ఒకరో, ఇద్దరో పైకి వచ్చినా.. అది కూడా అధిష్ఠానం అవసరం కోసం మాత్రమే వారికి అవకాశం ఇస్తారు. 32 ఏండ్లు పార్టీ కోసం పనిచేసిన నాకు సరైన గుర్తింపునివ్వలేదు, పైగా ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. అందుకే.. పార్టీని విడిచిపెట్టాను.

**బీజేపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా మీకు అవకాశం ఇవ్వకపోవడం గురించి మీరేం చెప్తారు?**


గడ్డం నాగరాజు

**అది** వాళ్ల ఖర్మ అంటాను. మరో రకంగా చెప్పాలంటే నా అదృష్టం అని కూడా అంటాను. ఒకవేళ అదే పార్టీలో ఉంటే.. ఒక మంచి విజన్ ఉన్న లీడర్ నాయకత్వంలో పనిచేసే అవకాశం రాకపోతుండేనేమో. నాలాంటి బడుగు బలహీన వర్గాల నాయకుడిని కోల్పోవడం బీజేపీ దురదృష్టం. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బీఆర్ఎస్ పార్టీలో చేరడాన్ని అదృష్టంగా భావిస్తున్నా.

**బీఆర్ఎస్ అభ్యర్థి రసమయితో కలిసి ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రజా స్పందన ఎలా ఉన్నది?**

**కేసీఆర్** ప్రభుత్వం తెచ్చిన సంక్షేమ పథకాలు గ్రౌండ్ లెవల్లో అందరికీ అందాయి. నేను కూడా ఆశ్చర్యపోయా. ప్రజలు స్వచ్ఛందంగా 'మీరు ఎందుకొస్తున్నరు బిడ్డా..? కారుకే ఏస్తం పోత్రి' అని చెప్తున్నరు. ఒక నాయకుడి మీద ఇంత నమ్మకం ఉండటం చాలా గొప్ప విషయం.

**రాష్ట్రంలో బీజేపీ ప్రచారం గురించి మీ కామెంట్?**

**ఎన్నికల్లో** గెలిపిస్తే ప్రజలకు ఏం చేస్తామో చెప్పకుండా.. 'కేసీఆర్‌ను దించేస్తాం.. బీఆర్ఎస్‌ను ముంచేస్తాం!' అని కాంగ్రెస్, బీజేపీ ప్రగల్భాలు పలుకుతున్నాయి. నిజం చెప్పాలంటే రెచ్చగొట్టడం తప్పితే.. ప్రజలకు మేలు చేద్దామని ఏ కోశానా లేదు. ఆ రెండు పార్టీలు ప్రజలను ముంచేవే!

**ప్రజలు ఏ మ్యానిఫెస్టో నమ్ముతారంటారు?**

**ఆల్రెడీ** బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన మ్యానిఫెస్టోని బీజేపీ, కాంగ్రెస్‌లు మేము ఇది చేస్తాం అని ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ చాలా ముందంజలో ఉంది. ఆల్రెడీ చేసినవి కాకుండా.. రాబోయే కాలంలో ఏం చేస్తాం అని చెప్పే మ్యానిఫెస్టోతో ముందుకెళ్తున్నాం. మా మ్యానిఫెస్టోకు పోటీ లేదు.

**ప్రజలను మభ్యపెట్టేలా సోషల్ మీడియాలో బీఆర్ఎస్ మీద జరుగుతున్న విషప్రచారం గురించి మీరేం చెప్తారు?**

**ఆ** విషయం అందరి కంటే ముందు ప్రజలకు చాలా క్లియర్‌గా తెలుసు. ఎవరు మసిపూసి మారేడుకాయను చూపిస్తున్నారో.. ఎవరు వాస్తవాలను చెప్తున్నారో గమనిస్తున్నారు. ఎవరికి ఎలా బుద్ధి చెప్పాలో అలా చెప్తారు. అన్నింటికీ సమాధానం డిసెంబర్ 3న వస్తుంది.

• సుంకరి





ఎదుటి వారి కష్టాన్ని చూసి చలించినవాడు మనసున్న మనిషి! దాన్ని తీర్చాలని తాపత్రయపడేవాడు నిజమైన నాయకుడు!! ఆ కష్టం ఇంకెవరికీ రాకూడదని ఆలోచించేవాడూ.. దాన్ని ఆచరణలో చూపేవాడూ.. జనం గుండెల్లో నిలిచిపోతాడు. అచ్చంగా ఇలాంటి లక్షణాలే కేసీఆర్‌ను ప్రజల మనిషిని చేశాయి. ఉద్యమ సమయంలో కేసీఆర్ చూసిన ఓ తండ్రి కష్టం, ఒక ఆడపిల్ల కన్నీరు.. ఆయన మనసును ద్రవింపజేశాయి. లక్షల మంది ఆడబిడ్డలను కల్యాణలక్ష్ములుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేయించాయి. రాష్ట్రం రాకముందే ఆయన చేతుల మీదుగా కల్యాణలక్ష్మి కానుక అందుకున్న కల్పన, లునావత్ నాయక్ దంపతులు, కల్పన తండ్రి బానోతు కీమా.. నాటి-నేటి సంగతులను నమస్తే తెలంగాణతో పంచుకున్నారిలా...

- నిరుపేద కష్టం నుంచి పుట్టిన పథకం
- అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబం
- ఆడకూతురు పెండ్లికి అండగా నిలిచిన కేసీఆర్
- 'కల్యాణలక్ష్మి'కి నాటి సంఘటనే ప్రేరణ

# కల్పనతో మొదలై.. కల్యాణలక్ష్మి వరమై



**నా** పేరు బానోత్ కీమా. మాది ములుగు జిల్లా గుత్తూరు తండా. 2002లో మా ఊళ్లో అగ్నిప్రమాదం జరిగింది. మాది పూరిల్లు. ఆ ప్రమాదంలో కాలిపోయిన ఇండ్లలో మాదీ ఉంది. ఇంటితోపాటు మా అమ్మాయి పెండ్లి కోసం దాచుకున్న 50 వేల రూపాయలు, బంగారం నగలు కాలి బూడిదైపోయాయి. అది చూసి నా గుండె పగిలిపోయింది. దగ్గర్లోనే పెండ్లి ఉంది. నాకా సదువు రాదు. ఎవుసం చేసుకుంటా. అలాంటి నేను అప్పటికప్పుడు అంత డబ్బు ఏడ్నుంచి తేవాలి.. అని అర్థంకాక బోరున ఏడుస్తూ కూర్చున్నా. ప్రమాదం గురించి తెలుసుకున్న కేసీఆర్ సార్, మా ఊరికి వచ్చిండు. నన్ను చూసి 'నీకొచ్చిన ఆపతేంది..' అని అడిగిండు. సంగతి సెప్పిన. 'రందివడకు నీ బిడ్డ పెండ్లి నేను జేస్త...' అని ధైర్యం చెప్పిండు. అన్నట్టే గుర్తు పెట్టుకుని పెండ్లికి యాభైవేల నూట పదహార్లు ఇచ్చిండు. అంతేకాదు, బిడ్డ పెండ్లికొచ్చి ఆశీర్వదించిండు. 'మరి పెండ్లికి డబ్బులు నీ బిడ్డకిస్తే చాలా... మీ వాళ్లందరికీ ఇయ్యాలా...' అని అప్పుడే నన్ను కేసీఆర్ సార్ అడిగిండు. 'మావోల్లంత పేదోళ్లే... అందరికీ ఇయ్యండి సారూ...' అన్న. 'తప్పకుండా, ఆడబిడ్డలందరికీ సాయం చేద్దాం...' అని ఆనాడే అన్నడు. మా ఊరు అనే కాదు, రాష్ట్రం వచ్చాక గుర్తు పెట్టుకుని నా బిడ్డలాంటి ప్రతి ఆడపిల్ల పెండ్లికీ సాయం జేస్తున్నడు సారు. నిజంగానే ఇప్పుడు మా ఊళ్ల అందరికీ సార్ సాయం అందింది. ఇప్పుడు నన్ను అందరు తెలంగాణ కీమా... అని ఆప్యాయంగా పిలుస్తున్నరు.

### టీఆర్ఎస్ అని పిలుస్తరు

**కేసీఆర్** సారు మా పెండ్లి ఎప్పుడైతే చేసిండో అప్పటి నుండి నన్నందరు టీఆర్ఎస్ అనే పిలుస్తరు. ఆయన దయతోనే మా పెండ్లయింది. నాకు రెండెకరాల పొలం ఉన్నది. ఒక ఎకరానికి పట్టా అయింది. రైతుబంధు సాయం అందుతున్నది. ఇంకో ఎకరం పట్టా అయ్యేందుకు ములుగు తహసీల్‌ల దరఖాస్తు పెట్టిన. ఇంతలో ఎలక్షన్లొచ్చినయ్. ఈసారి గిన కేసీఆర్ సారే అంతట గెలుస్తడు. నా ఓటైతే కేసీఆర్ సారుకే! గీ సంగతి తెల్సి కాంగ్రెసోళ్లు నన్ను ఓటు అడగరు. నన్ను కేసీఆర్ మనిషి అంటరు.

• లునావత్ యాకు

### నా బిడ్డకూ సాయం

కేసీఆర్ సార్... కల్యాణలక్ష్మి పథకం గురించి చెప్తున్నప్పుడు గుర్తుచేసుకునే కల్పనను నేనే! అది నాకు సంతోషం అనిపిస్తది. నా పెండ్లికి డబ్బులిచ్చిన ఆయన, ఆ తర్వాత నాలాంటి పేద ఆడపిల్లలందరికీ ఇవ్వాలని అనుకున్నరు. ఇరవై ఏండ్ల కిందట నా పెండ్లికి ముందు జరిగిన ఆ ప్రమాదం నా కండ్ల ముందు ఇంకా ఉన్నది. నాన్న, అమ్మ (రుక్కమ్మ) కష్టపడి పనిజేస్తరు. మేం ముగ్గురం అక్కాచెల్లెళ్లం, ఒక తమ్ముడున్నడు. నా పెండ్లి కుదిరింది. శ్రీరామనవమి రాములోరి పెండ్లయినాంక ముహూర్తం పెట్టిన్రు. పెండ్లికని యాభై వేల రూపాయలు, కొన్ని నగలు, బట్టలు తెచ్చి ఇంట్లనే దాచినం. ఆ రోజు అమ్మానాన్న ఊళ్ల లేరు. రాత్రి కొన్ని ఇండ్లకు మంటలు అంటుకున్నయి. గాలి ఇసరడంతో మంటలు పెరిగినయ్. భయంతోని మేం మా అమ్మమ్మ ఇంట్లకు పోయినం. చూస్తుండగనే పైసలు, బంగారం, బోళ్లు, బట్టలు, బర్రెలు అన్ని కాలిబూడిదైనయ్.



**సగం** కాలిపోయిన నోట్లు పట్టుకుని మా కుటుంబం మొత్తం బోరున ఏడ్సినం. ఇంక, నా పెండ్లి ఆగిపోయిందనే అనుకున్నా. విషయం తెల్సుకొని మా ఇంటికి వచ్చిన కేసీఆర్ సారు.. మా నాన్నతోని 'భయపడకుండా పెండ్లి కారెట్లు పంచుకోండి.. అనుకున్న తేదీకే నీ బిడ్డ పెండ్లి నేను చేస్తా' అని మాట ఇచ్చిండు. సారు సాయంతోని అనుకున్న ముహూర్తానికే, లునావత్ యాకూతోని నా పెండ్లి జరిగింది. అందుకే, నా పిల్లలను చూసినప్పుడల్లా సార్ గుర్తుకు రావాలని ఆయన పేరు వచ్చేలా అబ్బాయికి చంద్రశేఖర్ హుస్సేన్, అమ్మాయికి చంద్రకళ అని పేరు పెట్టుకున్నాం.

**నా** పెండ్లికి అండగా నిలవడ్డ కేసీఆర్ సారే.. నా బిడ్డ పెండ్లికి కల్యాణలక్ష్మితోని ఆదుకున్నడు. మా చంద్రకళ పెండ్లి కుదిరినంక 'నమస్తే తెలంగాణ'లో వచ్చిన వార్తకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సారు మమ్మల్ని పిలిపించుకున్నాడు. 'కేసీఆర్ సారు మీ బిడ్డకు పెండ్లి చేపించమని చెప్పిండు. మేమే పెండ్లి చేస్తామ'ని బాధ్యత తీసుకొని నర్సంపేటలోని ఆయన క్యాంపు ఆఫీసు కాడ పెద్ద ఎత్తున పెండ్లి చేసిండు. నా బిడ్డ పెండ్లి అయితుంటే కేసీఆర్ సారు నా పెండ్లి సమయంలో మా నాన్నతో అన్న మాట యాదికొచ్చింది. 'కీమానాయక్ నీ బిడ్డ పెండ్లి బాధ్యత నాదే, నీ మనుమరాలికి నేనే పెండ్లి చేసి పంపిస్తాన'ని ఇరవై ఏండ్ల కింద చెప్పిండు. అప్పుడు అన్న మాటను గుర్తు పెట్టుకొని నా బిడ్డకు కూడా పెండ్లి చేసిండు.

... బోయినపల్లి శ్రీధర్‌రావు



## పనిమంతుడు ఎవరు?



### 2018 నాటికే ఇంటింటికీ నీళ్లు

కేంద్రం జల్‌జీవన్ మిషన్ కంటే ముందే తెలంగాణ సర్కారు మిషన్ భగీరథ పథకాన్ని తీసుకొచ్చింది. 2018నాటికి రాష్ట్రంలోని అన్ని ఇండ్లకు నల్లా నీటి కనెక్షన్లు ఇచ్చింది. పల్లె నుంచి పట్నం వరకు ఇంటింటికీ సురక్షితమైన తాగునీటిని సరఫరా చేసి దేశంలోనే తెలంగాణ టాప్ ప్లేస్‌లో నిలిచింది.



### కాపీ కొట్టినా.. నాలుగేండ్లు పట్టింది

తెలంగాణలోని మిషన్ భగీరథ స్కీంను కాపీ కొట్టిన కేంద్రం జల్‌జీవన్ మిషన్ పేరిట 2019లో ఇంటింటికీ నల్లా నీటి కనెక్షన్ల పథకాన్ని తీసుకొచ్చింది. ఈ స్కీం ప్రారంభమైన నాలుగేండ్ల తర్వాత మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో అన్ని ఇండ్లకు నల్లా కనెక్షన్లు ఇచ్చామన్నారు. అయితే, ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా జరగడం లేదు.

### థౌజండ్ వాలా..

